క్లుప్తంగా

పంటల పరిశీలన



తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని దేమికలాన్ శివారులో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకురాలు రత్న పంటలను పరిశీలించారు. రబీలో వేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చీడపీడలు, పోషకలోపాల సవరణ గురించి వివరించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు క్లోరాంట్రానిప్రోనిల్ 0.4మిల్లీలీటర్లు, ఇమామెక్టిన్‌బెంజాయెట్0.5గ్రాములనులీటరు నీళ్లలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఏవోశ్రీకాంత్, ఏఈవో నవ్య, రై తులు గంగారెడ్డి, భైరయ్య తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీతో విద్యార్థులకు బోధించాలి



ఎల్లారెడ్డి : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు డిజిటల్ లైబ్రరీ ద్వారా బోధన చేయాలని సీడీపీవో సరిత అన్నారు. గురువారం సీడీపీవో కార్యాలయంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ప్రగతి నివేదికను ఎప్పటికప్పుడు ఈసీసీఈ యాప్‌లో వివరాలను నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్‌వాడి సిబ్బంది తదితరులున్నారు.

పాడి అభివృద్ధిలో రైతులు భాగం కావాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : వ్యవసాయంతో పాటు పాడి అభివృద్ధిని పెంచుకోవాలని మండల పశువైద్యాధికారి రాంచంద్రం అన్నారు. తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లిలో గురువారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడిపశువులను పెంచుకోవాలన్నారు. సబ్సిడీపై మినిరల్ మిక్చర్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రవి కిరణ్, పాలకేంద్రం అధ్యక్షుడు నారాయణరెడ్డి, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి



ఎల్లారెడ్డి : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గురువారం దివంగత మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతిని నిర్వహించారు. జాకీర్ హుస్సేన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గయాజుద్దీన్, అజర్, షెకావత్ తదితరులున్నారు.

పారిశుద్ధ్య పనుల తనిఖీ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఆజామాబాద్, అన్నాసాగర్ గ్రామాల్లోని మురికి కాలువలను గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశం గురువారం శుభ్రం చేయించారు. గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉడ్వాలని, ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు తదితరులున్నారు.

మురికి కాలువల్లో క్లోరోహైడ్రేట్ పిచికారి



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండలంలోని కొమలంచలో గురువారం సాయంత్రం వైద్య శాఖ ఆధ్వర్యంలో నీటి గుంతలు, మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించారు. మురికి కాలువల ద్వారా దోమ లు విజృంభిస్తుండటంతో వాటి నివారణ తో పాటు వైరస్ నివారకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయాలు

- మాఘ అమావాస్య సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- తరలిరానున్న భక్తులు



మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో కటికం మల్లన్న ఆలయం

దోమకొండ : మండల కేంద్రంలోని గుండ్ల చెరువు వద్ద ఉన్న కటికం మల్లన్న ఆలయం శుక్రవారం జరుగనున్న మాఘమ అమావాస్య జాతరకు ముస్తాబైంది. ప్రతిఏటా ఇక్కడ మాఘమ అమావాస్య రోజు పెద్దఎత్తున జాతర నిర్వహిస్తారు. దోమ కొండతో పాటు ముత్యంపేట, లింగుపల్లి, అంచనూరు, సంఘమేశ్వర్, భిక్కనూరు మండల జంగంపల్లి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

భిక్కనూరులోని పెద్ద మల్లారెడ్డిలో..

భిక్కనూరు : మాఘ అమావాస్య సందర్భంగా భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామశివారులో శుక్రవారం నిర్వహించనున్న దేవేంద్రుని గుట్ట జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

నెమ్లిసాయి ఆలయంలో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లి గ్రామంలో శ్రీ షిర్డీసాయి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం కాగడ హారతి, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పల్లకీ సేవ కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.



నాగిరెడ్డిపేటలోని స్వయంభూ లింగేశ్వరాలయం



పెద్దమల్లారెడ్డిలోని దేవేంద్రుడి ఆలయం

మాచారెడ్డిలోని..

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని శ్రీ వీర హన్మాన్, వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శుక్రవారం మాఘమాస జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ప్రభు, అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

నాగమడుగులో పుణ్యస్నానాలు

నిజాంసాగర్(జుక్కల్) : మాఘమాసం అమావాస్య సందర్భంగా శుక్రవారం మండలంలోని అచ్చంపేట శివారులో ఉన్న నాగమడుగులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. మాఘమాసం అమావాస్య రోజు మంజీరాలో స్నానమాచరిస్తారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల శివారులో ఉన్న మంజీరనది ఒడ్డున వెలసిన స్వయంభూ లింగేశ్వరాలయం శుక్రవా రం జరుగనున్న మాఘమమావాస్య వేడుకలకు సి ద్ధమవుతుంది. మాఘమమావాస్యను పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు చేసి ప్రత్యేకపూజలు, అన్నదానం చేయనున్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు



కొత్తాబాదిలో బాల్కసుమన్ దిష్టిబొమ్మను..

కామారెడ్డి టౌన్ : ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ముందు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ పట్టణ కార్యదర్శి చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా ఆడబిడ్డలపై అగాయిత్యాలు ఆగడం లేదన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల సంక్షేమ వసతి గృహం గదిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవి ఘటన జరిగి వారం రోజులైనా ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రత్యూష తదితరులున్నారు.

బాల్కసుమన్ దిష్టిబొమ్మ..

బాన్సువాడ రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ కొత్బాఆది గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాలకసుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శంకర్‌గౌడ్, షావలీ, ఆనంద్, గఫార్, హజుర్మల్ , నాని సురేష్, అరుణ్‌గౌడ్, షావలీఖాన్, లతీఫ్, మంగలి అశోక్, శ్యామ్, మహుమూద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరత రానివ్వొద్దు



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న ఏవో పవన్



రికార్డులను పరిశీలిస్తున్న ఏవో విజయశేఖర్

బీబీపేట : రైతులకు ఎప్పుడు యూరియా కొరత రానివ్వకుండా దుకాణాదారులు చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వలను పరిశీలించారు. ప్రత్యేక యాప్ ద్వారా నిల్వలను ఎంట్రీ చేశారు. వరిలో మొగి పురుగు వస్తే స్థానిక వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఏఈవో రాఘవేంద్ర ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలోని సిద్ధిరామేశ్వర ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం మండల వ్యవసాయాధికారి(ఏవో) విజయశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని స్టాక్‌తోపాటు స్టాక్ రిజిష్టర్‌ను ఆయన పరిశీలించారు.

గౌడ హాస్టల్‌కు స్థలమివ్వండి



షబ్బీర్ అలీని సన్మానిస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలో గౌడ కులస్తుల విద్యార్థుల కోసం హాస్టల్ భవనానికి స్థలం కేటాయించాలని కామారెడ్డి జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని వినతిపత్రం అందజేశారు. గురువారం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్, కార్యదర్శి బాలార్జున్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంబోతుల లింగగౌడ్ తదితరులున్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం స్థానిక తహసీల్దార్ క్రాంతికుమార్ చేతుల మీదుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జి మల్లయ్యగారి ఆకాష్, నాయకులు తోట, రాజు, సతీష్, సంగమేష్, కాశీరాం తదితరులు ఉన్నారు.

అయోధ్య ప్రసాదం పంపిణీ



బాన్సువాడ : బీర్కూర్‌లో గురువారం అయోధ్య రామ మందిరం నుంచి తెచ్చిన ప్రసాదంను పంపిణీ చేశారు. కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు చేసి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, గ్రామ పెద్దలు మేకల విఠల్ తదితరులు ఉన్నారు.

ఆశ వర్కర్ల సమ్మె నోటీసులు



నిజాంసాగర్(జుక్కల్) : ఈనెల 16 నుంచి దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో పాల్గొంటామని కోరుతూ గురువారం నిజాంసాగర్ మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం వైద్యుడు రోహిత్‌కు ఆశావర్కర్లు సమ్మెనోటీసు ఇచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రుక్మిణి, సుగుణ, మనీశ, నాగమణి, నస్రీన్, మమత, అనురాధ తదితరులు ఉన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని తున్కిపల్లి జీపీ ప్రత్యేక అధికారి శివప్రసాద్‌ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవీందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. జీపీ మాజీ సర్పంచ్, పాలకవర్గం సభ్యుల పదవీకాలం పూర్తవడంతో ప్రత్యేక అధికారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి రాములు, శంకర్ తదితరులు ఉన్నారు.

బాన్సువాడ సీఐగా కృష్ణ



బాన్సువాడ : బాన్సువాడ సీఐగా కృష్ణ బదిలీపై వచ్చారు. బాన్సువాడ టౌన్ సీఐగా పనిచేసిన మ హేందర్‌రెడ్డి బదిలీపై గజ్వేల్ రూ రల్ పోలీస్‌స్టేషన్ వెళ్లారు. దుబ్బాక పీఎస్‌లో పనిచేసిన కృష్ణ బదిలీపై గురువారం బా న్సువాడకు వచ్చారు. జిల్లా ఎస్పీని కలిసిన సీఐ కృష్ణ బాన్సువాడకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

భిక్కనూరు సీఐగా సంపత్



భిక్కనూరు : భిక్కనూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సంపత్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు సీఐగా పనిచేసిన తిరుపయ్య కామరెడ్డి ఎస్బీకి బదిలీకాగా ఆయన స్థానంలో ఇంటలిజెన్స్‌లో సీఐగా పనిచేస్తున్న సంపత్‌ను పోలీస్ ఉన్నతాధికారులు నియమించారు.

మధ్యాహ్న భోజనం అందించాలి



గండిమాసానిపేట స్కూల్‌లో ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం తింటున్న విద్యార్థులు



కొత్తాబాది స్కూల్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి : గండిమాసానిపేటలోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు ఎండీఎం ద్వారా భోజనం అందించాలని బీజేవైఎం నాయకులు అన్నారు. గ్రామంలోని జుడ్పీ పాఠశాలతో పాటు, ప్రాథమిక పాఠశాలలో కూడా ఎండీఎం అందక విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అన్నారు. అధికారులు స్పందించి పాఠశాలల్లో ఎండీఎం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

బాన్సువాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలే ఎక్కువగా చదువుకుంటారని, వారందరికి ప్రతిరోజు నాణ్యమైన భోజనం పెట్టాలని కొత్తాబాది కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం వారు కొత్తాబాది గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాయకులు ఆనంద్, షావలీఖాన్, సురేష్, గన్యా పాల్గొన్నారు.

పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న వక్త గాలి నరేందర్

బాన్సువాడ రూరల్ : విద్యార్థులు నెగెటివ్ ఆలోచనలను పక్కన పెట్టి పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఏఎస్ఆర్ ఫౌండేషన్ వక్త గాలి నరేందర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని తాడ్కోల్ శివారులో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు విజయస్ఫూర్తిని కల్గించే కార్యక్రమం నిర్వహించారు. దొరికిన ప్రతి నిమిషాన్ని వృథా చేయకుండా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపకులు శివపార్వతి, సిద్దిరాములు, నాగనాథ్, దత్తు, ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు రవి సాయిలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



ఎల్లారెడ్డిలో..

కామారెడ్డి అర్బన్ : రాష్ట్రస్థాయి అండర్-12 అథ్లెటిక్స్ పోటీల్లో 600 మీటర్ల పరుగుకు ఎంపికైన కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వడ్ల కార్తీక్‌ను, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన టి.నాని అనే విద్యార్థిని గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఫిబ్రవరి 10న కొత్తగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వడ్ల కార్తీక్ పాల్గొంటారని హెడ్‌మాస్టర్ గంగాకిషన్ తెలిపారు. పీఈటీ సంజీవ్, శ్రీశైలం, నరాడి శ్రీనివాస్ ఉన్నారు.

ఖోఖో పోటీలకు సరోజ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండిమాసానిపేట జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని సరోజ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై నట్లు పీడీ అతీకుల్లా తెలిపారు. యాదాద్రిలో ఈనెల 11వ తేదీవరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సరోజను హెచ్ఎం రాజులు, పీడీ అభినందించారు.

పాలకవర్గ సేవలు మరువలేనివి



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని ఒడ్డేపల్లి జీపీ మాజీ సర్పంచ్ చాకలి సంధ్యారాణితో పాటు పాలకవర్గం సభ్యులను గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌గా సంధ్యారాణి అందించిన సేవలను గ్రామస్తులు అభినందించారు. ప్రత్యేకాధికారి అమరప్రసాద్‌ను సన్మానించారు. ఎంపీటీసీ బాలమణి, ఉప సర్పంచ్ బొజ్జ అంజయ్య, ప్రజా పండరి తదితరులు ఉన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి అర్బన్ : శాస్త్రవేత్త, బీజేపీ నాయకుడు పైడి ఎల్లారెడ్డిని దేవునిపల్లి శివాలయం శివభక్త బృందం గురువారం సన్మానించింది. పైడి ఎల్లారెడ్డి శివాలయంలో శివదీక్షభక్తులకు నిర్వహించే నిత్య అన్న మహాభిక్ష కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివభక్త కమిటీ ప్రతినిధులు నిట్టు నారాయణరావు, సిహెచ్.గోపాలరావు, వెంకటరమణ తదితరులున్నారు.

సామూహిక పారాయణం



కామారెడ్డి అర్బన్ : పట్టణ గంజ్ వర్తక శ్రీరామాలయంలో గురువారం వాసవీ కన్యకాపరమేశ్వరీ మాత అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రామనామ, వాసవీమాత దేవతల సామూహిక పారాయణం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరి రమాదేవి, పార్శి శోభ, సుధ, దుద్దెల్లి నాగలక్ష్మి తదితరులున్నారు.

దాబాలకు నోటీసులు

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : జాతీయ రహదరులపై వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాలకు దాబాల్లో మద్యం సేవించేందుకు అనుమతి లేదని పేర్కొంటూ నోటీసులను ఎస్సై కోనా రెడ్డి అందజేశారు. గురువారం జాతీయ రహదారిపై ఉన్న దాబాల్లో నిర్వాహకులతో మాట్లాడుతూ మద్యం సేవించేందుకు అనుమితిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంతాయిపేటలో ఎన్ఎస్ఎస్ క్యాంపు గురువారం కొనసాగింది. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని పీవీ నరసింహారావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని డైరీ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. శివారులోని భీమేశ్వరాలయం ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఉమాపతి, రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి పరమేశ్వరి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గ్రామాల్లోని పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్ సూచించారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లిలో గురువారం చేపట్టిన పారిశుధ్య పనుల్లో ఆయన పాల్గొన్నారు. స్కూల్ పరిసరాలను శుభ్రపర్చారు. కిచెన్‌షెడ్‌ను పరిశీలించారు. హాజరు పట్టికను తనిఖీ చేశారు. జీపీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్, హెచ్ఎం జయరాంరెడ్డి తదితరులున్నారు.

క్యాన్సర్ బాధితుడికి పరామర్శ

కామారెడ్డి టౌన్ : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన షేక్ ఉస్మాన్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మక్సూద్ హైమద్ గురువారం పరామర్శించాడు. ఆయన చికిత్స కోసం రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎండ్రియాల్‌లో గురువారం 'మార్పుకోసం ఒక్కఅడుగు' ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్, న్యూ ఇండియన్‌యూత్, యువసేన యూత్, అంబేడ్కర్ యూత్, అయోధ్య యూత్, శివసేన యూత్, మహా వాయు సేన యూత్‌ల సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎస్వీ శ్రీజ హాస్పిటల్ వైద్యులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు చేశారు. 200మందికి సాధారణ పరీక్షలు చేశారు. శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి, ప్రొఫెసర్ రాంసింగ్, వైద్యులు పాల్గొన్నారు.

జుక్కల్ మండల కేంద్రంలో..

నిజాంసాగర్(జుక్కల్) : గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం ఉచిత వైద్య శిబిరాల ను ఏర్పాటు చేస్తున్నామని ఉజ్వల్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి అన్నారు. గురువారం జుక్కల్ మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 1,920 మందికి రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు.కాంగ్రెస్ నాయకులు రమేష్‌దేశాయ్, అస్పత్ వార్ వినోద్ తదితరులు ఉన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రం రామారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం క్యాన్సర్ శిబిరంను ఏర్పాటు చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ జయలత హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి సురేష్ తెలిపారు. వైద్యులు 110 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. క్యాన్సర్ శిబిరాన్ని డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష పరిశీలించారు. రామారెడ్డి ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి , ఎంఎన్‌జే క్యాన్సర్ వైద్యులు, ఆయుర్వేద వైద్యులు చైతన్య, హెల్త్ సూపర్ వైజర్ భీం, రంగు రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

బోరు మోటారు తవ్వకం పనులు ప్రారంభం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ముస్తాపూర్‌లో గురువారం ఎంపీటీసీ నిధుల నుంచి బోరు మోటారును తవ్వించినట్లు గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిలు, సుధాకర్‌గౌడ్, నహీం, సంతోష్‌రెడ్డి స్థానికులు తదితరులున్నారు.

సదాశివనగర్‌లోని బెస్తవాడలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని బెస్తవాడలో గురువారం వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి బోరు పనులను ప్రారంభించారు. ఎంపీటీసీ నిధులు రూ. లక్షా 50వేలతో ఈ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఇర్షాదొద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ రూపెందర్ రెడ్డి, పద్మాజివాడి మాజీ సర్పంచ్ లింగారెడ్డి, విండో చైర్మన్ కమలాకర్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, నాయకులు తదితరులున్నారు.

భిక్కనూరులోని కాచాపూర్‌లో..

భిక్కనూరు : మండలంలోని గ్రామాల్లో నీటిఎద్దడి నివారణకు వేగవంతంగా చర్యలు తీసుకున్నట్లు ఎంపీపీ గాలిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాచాపూర్ గ్రామంలోని 4వ వార్డులో బోర్‌మోటార్ తవ్వకాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ గ్రా మకమిటీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి అమృత్‌రావు, కోశాధికా రి నర్సింహారెడ్డి, దశరథం తదితరులున్నారు.